పోతూనే వుంటారు.

ఆకాశ హర్మ్యాల పై అంతస్తులోకి తొంగి చూడాలనే తపనతో నేల మీద కాళ్ళు ఆనుతున్నాయో లేదో చూసుకోరు. దాంతో బొక్కబోర్లా పడి భంగపాటు చెందుతారు. మధ్య తరగతి వాళ్ళు అంతగా ఆరాధించే పైతరగతి వాళ్ళు వీళ్ళనసలు లెక్కచేయరు. పురుగుల కన్నా హీనంగా చూస్తారు' డామ్ డోస్ మిడిల్ క్లాస్ ఇడియట్స్' అంటారు పైతరగతి వాళ్ళు. కాని ఛీ పొమ్మన్నా వదలకుండా వారి మారులు పట్టుకు వేలాడుతుంటారు మధ్యతరగతివాళ్ళు. నిరంతరం అవమానాల పొందుతూ కూడా వున్నవాళ్ళ నీడలు వెతుకుతూ తిరుగుతారు గాని, పేద ప్రజలకు చేరువవుదామని ప్రయత్నించరు. వరకట్నం యిచ్చుకోలేక, కన్నెపిల్లలను కలల కంటూ కన్యలుగానే వుండిపొమ్మంటారు గాని, లేనివాడి కిచ్చి పెళ్ళి చేయాలని చూడరు.

అనేక మందిలా నేనూ మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. నాన్న రామకృష్ణ గారు చేసేది బడి పంతులు వుద్యోగం అయినా పదిమంది చేత మెప్పు, గౌరవం పొందేరు"

"అదేమిటి? మీ నాన్నగారి పేరు రామకృష్ణ! మీ పేరు హెలెన్!"

"హెలెన్ నా అసలు పేరు కాదు' నన్ను భ్రష్టు పట్టించి పతితగా చేసినవాళ్ళే నాకీ పేరు పెట్టారు. నా అసలు పేరు లక్ష్మి."

"ఆ-నిజంగానా!"

"అవునమ్మా! అందుకే నీకు ముందుగా చెప్పాను. నిజం కల్పిత గాథకన్నా వింతగా వుంటుందని! సరే! బడిపంతులికి ఆస్తి లేకపోయినా సంతానం మాత్రం పుష్కలంగా వుంటుంది. నాతోపాటు ఆర్గురు సంతానం, అమ్మ పేరుకు తగ్గట్టు సీతాదేవిలా వుంటుంది. ఇంతమంది సంతానాన్ని నిభాయిస్తూ, ఇంటికి వచ్చే అతిథి అభ్యాగతులని ఆదరిస్తూ నిండుకుండలా తొణకకుండా కాపురం దిద్దుకొస్తూ వుండేది.

నాకు పదిహేను పదహారు సంవత్సరాల వయసు వచ్చే వరకు మా సంసార శకటం సజావుగానే దొర్లుకుంటూ వచ్చింది.

శరీరం, మనసు అదుపు తప్పిపోయే వయసు! బజారున నడుస్తూనే కలలుకనే వయసు! కోరికలు గుర్రాలై పరుగెత్తే వయసు! నికృష్ట జీవితం గడుపుతూ వూహల్లో స్వర్గలోకాల విహరించి వచ్చే వయసు! కాలేజీలో పియుసి ఫస్టియర్ చదువుతున్నానప్పుడు. ఆ కాలంలో టీన్ ఏజ్ గర్ల్స్ మనసులు దోచుకున్న అభిమాన సినీ నాయకుడు కామరూప్ సినిమా షూటింగ్ నిమిత్తం బందరు వస్తున్నాడన్న వార్త మా కాలేజీలో సంచలనాన్ని కల్గించింది. కామరూప్ బందరు వచ్చే తేదీ దగ్గరపడ్డకొద్దీ మాలో ఆతురుత ఎక్కువైంది. కొన్లాది యువ హృదయాలను దోచుకున్న సినీ హీరోను కళ్ళారా చూడాలనే తపన ఎక్కువైంది.

కామరూప్ వచ్చాడు. కాని అతని చుట్టూ వలయంగా నిలబడ్డ పోలీసులను ఛేదించుకుని దగ్గరకు వెళ్ళలేకపోయాము. ఎలాగయినా అతన్ని దగ్గరగా చూడాలని, మాట్లాడించాలనీ, ఆటోగ్రాఫ్ తీసుకోవాలని వుబలాటం ఎక్కువైంది.

కామరూప్ బృందం హోటల్‌లో విడిది చేశారు. బందరుకు పది మైళ్ళ దూరంలో వున్న పల్లెటూళ్ళో అవుట్‌డోర్ షూటింగ్ జరుగుతుండేది. దారిపొడుగు జనం నిలబడి కామరూప్ రాకకోసం ఎదురు చూస్తుండేవాళ్ళు. అందరితోపాటూ నేనూ వీధి పక్కన పొద్దుపోయిందాకా నిలబడి వుండిపోయాము. కార్ల బారు వేగంగా దూసుకుంటూ వెళ్ళిపోయింది.

"అదుగో కామరూప్"

"ఎర్రటోపీ అతనేనా?"

"అవును"

"రాజకుమారుడిలా వున్నాడు."

"ఉహూ! ప్రిన్స్ చార్మింగ్‌లా వున్నాడు. ఇలా చుట్టుపక్కల వాళ్ళు అంటుంటే నాకేమీ అర్థం కాలేదు. నిజానికి వేగంగా వెళ్తున్న కార్ల బారులో ఎర్ర టోపీ వ్యక్తిని చూసింది లిప్తకాలమే. అతని ముక్కూ మొహం తీరూ తెన్నూ సరిగా చూడలేదు. అసలతనే కామరూప్ అవునో, కాదో కూడా చెప్పలేను. కలలో విహరించే పిచ్చి ప్రజలు కామరూప్‌ను చూశామన్న తృప్తితో ఎటువాళ్ళటు వెళ్ళిపోయారు.

ఇంటికి త్వరగా వెళ్ళాలనే ఆతురుతతో మెయిన్ రోడ్డు వదలి పక్క సందులగుండా నడువసాగాను.

ఎంబాసిడర్ కారు వచ్చి నా పక్కన ఆగింది. కారులోంచి దిగిన వ్యక్తి కామరూప్ అని తెలియగానే చేష్టలుడిగి శిలాప్రతిమలా మారిపోయాను.

సినిమాలో కన్పించే కామరూప్ కన్నా నా ఎదురుగా వున్న వ్యక్తి మరింత అందగాడు. కావ్యాల్లో వర్ణించే కంతుడు, జయంతుడు, ఉపేంద్రుడు అతనికి దీటు రారు. ఆరడుగుల పొడవు, పొడవుకు తగ్గ లావు, కండలు తిరిగిన శరీర సౌష్టవం, విశాలమైన వక్షస్థలం, సింహం నడుములా సన్నని నడుము. వికసించిన పద్మాల్లాంటి నేత్రద్వయం.

అతని కళ్ళు స్టార్ ఎట్రాక్షన్‌కు కారణమైన ఆ కళ్ళు రకరకాల హావభావాలను ప్రదర్శించగల నేత్రాలు. నావంకే చూస్తున్నాయి. మదనుని తూపులలా శృంగార రసాన్ని రంగరించుకున్న ఆ చూపులు నన్ను ఆపాదమస్తకం తిలకిస్తుంటే శరీరంలోని సర్వాంగాలు పట్టు తప్పిపోయాయి.

"హాయ్! బేబీ!" కామరూప్ నన్ను పిలుస్తున్నాడని తెలియగానే సంతోషంతో వుక్కిరిబిక్కిరి అయిపోయాను. నేను సమాధానం చెప్పకపోయేసరికి—

"బేబీ! ఏమిటి మాట్లాడవు? నేను నీ కామరూప్‌ను.

---

## "చిక్కు ప్రశ్న"

డ్రయివర్ సుబ్బారావుకి ఉద్యోగం పోయింది. ఏనేదో ఉత్తర్వు లేకుండా ప్రభుత్వపు ఆస్తి ఇతరులకు దానం చేసాడనే నేరారోపణపై ఉద్యోగం నుండి తొలగించారు.

"కోర్టులో సుబ్బారావు తన నేరాన్ని ఒప్పుకున్నాడు. అందుకే ఉద్యోగం నుండి తొలగించారు."

అన్ని పత్రికల్లో హెడ్ లైన్స్ ఆక్రమించాయి.

ప్రముఖ లాయర్ విఠల్ మోహన్ కళ్ళు గిర్రుమన్నాయి.

తను క్రైం లాయర్ కావడానికి కారణం సుబ్బారావు. చిన్ననాటి స్నేహం పురస్కరించుకుని, తను శ్రీకాకుళం వస్తున్నట్టు, తన్నొకసారి కలవమని ఫోన్ చేసాడు. సుబ్బారావుకి తిరిగి ఉద్యోగంలో ప్రవేశించినంత ఆనందం కలిగింది.

ఒక రోజు విఠల్ మోహన్ సుబ్బారావులు కలుసుకున్నారు. చిన్ననాటి స్నేహాన్ని ముచ్చటించుకున్నారు. సుబ్బారావుని ఎందుకు ఉద్యోగం నుండి తొలగించారో తెలుసుకున్నాడు విఠల్ మోహన్. జిల్లా కోర్టులో అప్పీలు పెట్టమన్నాడు సుబ్బారావును. ఆ మరునాడే నాకు దిగువ కోర్టులో న్యాయం జరగలేదంటూ అప్పీలు పెట్టాడు సుబ్బారావు జిల్లా కోర్టులో. సమయం గం. 10-30 ని.లు. జిల్లా జడ్జి న్యాయస్థానం అలంకరించారు. కోర్టు హాలు నిశ్శబ్దం అలముకుంది. ఆ రోజు సుబ్బారావు పెట్టిన అప్పీలు విచారణకు వచ్చింది. సుబ్బారావును ఎ.పి.పి. క్రాస్ చేస్తున్నాడు. 'మధ్యలో క్రైం లాయర్ విఠల్ మోహన్ లేచి "ఎస్ యువరానర్, సుబ్బారావు చేసిన నేరమేమిటో నేను స్పష్టంగా చెపుతాను. "ఎస్. ప్రొసీడ్ అన్నాడు జడ్జి." పెన్నుతీసి దేనికోసమో వెతుకుతున్నారు క్రైం లాయర్.

"వాట్ యూ వాంట్ అన్నాడు జడ్జి."

"ఐ వాంట్ పీస్ ఆఫ్ పేపర్."

"టేక్ ఇట్" అంటూ తన ముందున్న తెల్లకాగితం అందిచ్చాడు జడ్జి. క్రైం లాయర్ విఠల్ మోహన్ తెల్లకాగితం అందుకుంటూ, "ఎక్స్ క్యూజ్ మి" మీరిచ్చే ఈ తెల్లకాగితం ప్రభుత్వానిది. ఉత్తర్వు లేకుండా మీరునాకిచ్చే ఈ తెల్లకాగితం అందరికీ ఉపకరిస్తుంది. కానీ ఉత్తర్వు లేకుండా మీరు నాకివ్వడం నేరమే. నేరమే అయితే, వారం రోజులుగా వర్షము పట్టి చలిలో మగ్గిపోతున్న వృద్ధ దంపతులకు, తను పనిచేస్తున్న రైల్వేలో మిగిలిన కొద్దిపాటి బొగ్గును, చలికాచుకొనుటకు ఇవ్వడం నేరమే. మానవత్వం వున్న మనిషిగా సాటివారిని ఆదుకోవడం నేరమే అయితే, సుబ్బారావు నేరస్థుడే. "అంటే ... ... మీరు కూడా ..." క్రైం లాయర్ విఠల్ మోహన్ గొంతు సవరించడంతో, కోర్టు హాలంతా కరతాళధ్వనులతో మిన్ను ముట్టాయి. వారం రోజులు తర్వాత సుబ్బారావుకి జాయినింగ్ ఆర్డర్స్ వచ్చాయి. యథావిధిగా సుబ్బారావు రైలు నడపడం ప్రారంభించాడు.

—సింగరాజు